# 01T & 02T

Question Booklet Sl. No. 1575967

Total No. of Printed Pages : 8

# TELUGU
## (First Language)

సమయం : 3 గంటలు 15 నిమిషాలు | గరిష్ఠ మార్కులు : 100

సూచనలు :

1) ప్రశ్న పత్రంలో **మూడు** విభాగాలు ఉంటాయి.
2) ప్రశ్న పత్రము చదువుకోవడానికి **15** ని.లు, జవాబులు రాయడానికి **3** గం॥లు సమయం ఉంటుంది.
3) ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4) సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.

## విభాగము – I

**I. అవగాహన – ప్రతిస్పందన.** **(32 మార్కులు)**

**1) ఈ కింది పరిచిత పద్యాలను చదివి, ఒకదానికి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(8 మార్కులు)**

నీక వగచి వగచి నిర్భిన్న హృదయులై
విగతచక్షులైరి వినవె ? వార ;
లరిగి యింక నైన నమ్ముదుసళ్ల యు
దగ్రశోక వహ్ని నార్ప వయ్య!

ప్రశ్నలు :

అ) ఈ పద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?

ఆ) ఎవరు అంధులయ్యారు ?

ఇ) దేనిని కౌశికుడు చల్లార్చాలి ?

ఈ) పద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

(లేదా)



https://www.apboardonline.com

భూమిలోనబుట్టు భూసారమెల్లను
తనువులోన బుట్టు తత్త్వమెల్ల
శ్రమలోన బుట్టు సర్వంబు తానేను
విశ్వదాభిరామ వినుర వేమ !

ప్రశ్నలు :

ఉ) భూసారం ఎక్కడ పుడుతుంది ?

ఊ) తనువులో పుట్టేది ఏమిటి ?

ఋ) సర్వ సంపదలు దేని నుండి వస్తాయి ?

ౠ) పద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

**2) కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. (8 మార్కులు)**

సాహిత్యానికి సంబంధించి కూడా నాలో బాల్యంలోనే బీజాలు పడ్డాయి. మిషనరీ స్కూల్లో ఆరో తరగతో, ఏడో తరగతో చదువుకుంటున్న రోజులు. మా యింటి దగ్గరే ఉండే ప్రకాశరావు, అప్పారావు అనే బాల్య మిత్రులు పిల్లల కోసం నెలనెలా ఒక చేతివ్రాత పత్రిక తీసుకు వద్దాం అన్నారు. చందమామ, బాల, పాపాయి అనే పత్రికలు చదివి అందులోలాంటి రచనలు అటూయిటూ మార్చి కొత్తది తయారుచేసే పని ప్రకాశరావుదీ, నాదీ.

ప్రశ్నలు :

అ) రచయితకు సాహిత్య బీజాలు ఎప్పుడు పడ్డాయి ?

ఆ) రచయిత బాల్య మిత్రులు ఎవరు ?

ఇ) ఏ పత్రికలు చదివి రచనలు చేశామని రచయిత చెప్పుకొచ్చారు ?

ఈ) గద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

**3)** రామాయణం నుండి ఇచ్చిన కింది వాక్యాలు ఏయే కాండలకు చెందినవో వాక్యరూపంలో రాయండి. **(8 మార్కులు)**

అ) రామ లక్ష్మణ సహితుడయి విశ్వామిత్రుడు సిద్ధాశ్రమాన్ని చేరుకున్నాడు.

ఆ) ఆకాశంలోనే నిలిచి శ్రీరాముణ్ణి శరణుకోరాడు విభీషణుడు.



https://www.apboardonline.com

ఇ) ఒకవైపు మారీచుని మాటలు, మరోవైపు శూర్పణఖ పలుకులు లంకేశుని మనసును కుదిపేశాయి.

ఈ) మరునాడు శ్రీరాముని ఆదేశం మేరకు గుహుడు నావను సిద్ధం చేశాడు.

**4) కింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(8 మార్కులు)**

మదర్‌థెరీసా మిషనరీస్ ఆఫ్ ఛారిటీని స్థాపించారు. ఇది మొదట కలకత్తాలోని మురికివాడలలో పేదవారికి సేవ చేయడానికి అంకితం చేయబడింది. దశాబ్దాలుగా విస్తరిస్తూ 2012 నాటికి 133 దేశాలకు ఈ సంఘ కార్యకలాపాలు పెరిగాయి. మరణిస్తున్న వారి గృహాలను నిర్వహించడంతో పాటు, డిస్పెన్సరీలు, మొబైల్ క్లినిక్‌లు, అనాథాశ్రమాలు, పాఠశాలలు ఏర్పాటు చేశారు. "నిర్మల్ హృదయ్ సేవా సదనం" కుష్టు రోగులకు ఆశ్రయంగా ఏర్పాటు చేశారు.

**ప్రశ్నలు :**

అ) ఛారిటీని స్థాపించింది ఎవరు ?

ఆ) నిర్మల్ హృదయ్ సేవా సదనం ఎవరి కోసం ఏర్పాటు చేశారు ?

ఇ) 2012 నాటికి ఎన్ని దేశాల్లో సేవలు విస్తరించాయి ?

ఈ) గద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

## విభాగము – II

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత.** **(36 మార్కులు)**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానం రాయండి.** **(3×4=12 మార్కులు)**

**5)** "యుద్ధ విజేత" పాఠ్యభాగ కవిని గురించి రాయండి.

**6)** "నాటకం" ప్రక్రియ గురించి రాయండి.

**7)** "హనుమంతుడు" పాత్ర స్వభావాన్ని రాయండి.



https://www.apboardonline.com

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(3×8=24 మార్కులు)**

**8)** "ప్రకృతి సందేశం" పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటలలో రాయండి. **(8 మార్కులు)**

**(లేదా)**

ఆంగ్లేయుల నిరంకుశత్వ పాలనలో భారతీయుల పరిస్థితిని మీ సొంతమాటల్లో రాయండి.

**9)** సీతారాముల కళ్యాణాన్ని వివరించండి. **(8 మార్కులు)**

**(లేదా)**

శ్రీరామ, సుగ్రీవుల మైత్రి ఎలా ఏర్పడింది ?

**10)** కష్టాలకు కుంగిపోకుండా, ధైర్యంగా మెలగాలని తెలియజేస్తూ, మీ మిత్రునికి లేఖ రాయండి. **(8 మార్కులు)**

**(లేదా)**

మీరు మీ పాఠశాలకు నాయకులైతే ఏయే కార్యక్రమాలను ఏ విధంగా నిర్వహిస్తారో తెలియజేస్తూ "వ్యాసం" రాయండి.

## విభాగము – III

**III. భాషాంశాలు.** **(32 మార్కులు)**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(9×2=18 మార్కులు)**

**11)** సుదతీ నూతన మదనా ! **(2 మార్కులు)**
మదనాగ తురంగ పూర్ణమణిమయ సదనా !
పై పద్య పాదాలలోని అలంకారాన్ని గుర్తించి వాక్యరూపంలో రాయండి.

**12)** 'నీతిం దాన తలంచి చేయఁ బని గానీ కాక పోనీ బల'. **(2 మార్కులు)**
(గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి పద్యం పేరు రాయండి)

**13)** అ) తెలివికి సానపట్టు సాధనాలు పుస్తకాలు. **(1 మార్కు)**
గీతగీచిన పదానికి సరైన అర్థం రాయండి.



https://www.apboardonline.com

ఆ) వెన్నెల రాకతో అంధకారం తొలగిపోయింది. (1 మార్కు)

గీతగీచిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి.

అ) మబ్బు ఆ) చీకటి

ఇ) వెలుగు ఈ) పగలు

14) అ) కోరిక నెరవేరాలంటే కష్టపడాలి. (1 మార్కు)

గీతగీచిన పదానికి పర్యాయ పదాలు రాయండి.

ఆ) గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ప్రయత్నిస్తారు. (1 మార్కు)

గీతగీచిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి.

అ) జయం – విజయం ఆ) అపజయం – ఓటమి

ఇ) ఆనందం – సంతోషం ఈ) దుఃఖం – బాధ

15) అ) అంచ పాలను నీటిని వేరు చేయగలదు. (1 మార్కు)

గీతగీచిన పదానికి సరైన ప్రకృతి పదం రాయండి.

ఆ) డయ్యర్ నరరూప రాక్షసుడు. (1 మార్కు)

గీతగీచిన పదానికి సరైన వికృతి పదం గుర్తించండి.

అ) నాయకుడు ఆ) రక్కసుడు

ఇ) అసురుడు ఈ) రారాజు

16) అ) నెమ్మి పురివిప్పి నాట్యమాడింది. (1 మార్కు)

గీతగీచిన పదానికి నానార్థాలు రాయండి.

ఆ) దేవతలు అమృతం తాగారు. (1 మార్కు)

గీతగీచిన పదానికి సరైన నానార్థాలు గుర్తించండి.

అ) సుధ, పాలు ఆ) పెరుగు, తేనె

ఇ) తీర్థం, ద్రవం ఈ) నూనె, నీళ్ళు



https://www.apboardonline.com

**17)** అ) కాశీ విశ్వనాథుడు భక్తుల పాలిటి కొంగు బంగారం. **(1 మార్కు)**

గీతగీచిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.

ఆ) జగానికి వెలుగు నిచ్చువాడు భాస్కరుడు. **(1 మార్కు)**

గీతగీచిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి.

అ) కాంతిని కలుగ జేయువాడు (సూర్యుడు)

ఆ) కుటిలమైన మనసు గలవాడు (దుష్టుడు)

ఇ) స్వభావం చేత ఐశ్వర్యం కలవాడు (శివుడు)

ఈ) భాస్కరుడు అను పేరు గలవాడు (నరుడు)

**18)** మానవుడు ధర్మంగా నడచుకుంటే అదే అతనికి శ్రీరామరక్ష. **(2 మార్కులు)**

వాక్యంలోని జాతీయాన్ని గుర్తించండి.

**19)** "అంగలార్చు" – ఈ జాతీయాన్ని ఏ అర్థంలో/సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి. **(2 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(14×1=14 మార్కులు)**

**20)** నీవు మాయింటికి వస్తే నాకు అభ్యంతరం లేదు. **(1 మార్కు)**

గీతగీచిన పదాన్ని విడదీసి రాయండి.

**21)** "సంవత్సరము + లు" (సంధి పదాలను కలిపి రాయండి.) **(1 మార్కు)**

**22)** పేదలకు సాయం చేసే వాడికి పరధనాపేక్ష ఉండదు. **(1 మార్కు)**

గీతగీచిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి.

అ) సవర్ణదీర్ఘ సంధి ఆ) గుణ సంధి

ఇ) అకార సంధి ఈ) వృద్ధి సంధి

**23)** నాలుగు దిక్కులు దట్టని మేఘాలు కమ్ముకున్నాయి. **(1 మార్కు)**

గీతగీచిన పదానికి విగ్రహ వాక్యం రాయండి.



https://www.apboardonline.com

24) భార్యాభర్తలు అన్యోన్యంగా జీవించాలి. (1 మార్కు)

గీతగీచిన పదం ఏ సమాసమో గుర్తించండి.

అ) ద్విగు సమాసం

ఆ) ద్వంద్వ సమాసం

ఇ) అవ్యయీభావ సమాసం

ఈ) రూపక సమాసం

25) ఇమ్మహాత్ముండు మనలన్ జూచు వేడ్క నిటవచ్చెనని చెప్పిన. (1 మార్కులు)
ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనాన్ని గుర్తించండి.

అ) మహానుభావుడు మనల్ని చూచుటకే వచ్చాడని చెప్పగానే

ఆ) ఈ మహానుభావుడు మనల్ని చూడాలనే కోరికతో ఇక్కడికి వచ్చాడని చెప్పగానే

ఇ) ఇమ్మహానుభావుండు మమ్ము జూచుటకు ఇట వచ్చాడని చెప్పగానే

ఈ) మహాత్ముండు మమ్మల్ని జూడాలని ఇక్కడికి వచ్చాడనటంతో

https://www.apboardonline.com

26) సరళ నాట్యం చేసింది. (1 మార్కు)

ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.

27) కింది క్రియా పదాలలో వ్యతిరేకార్థక క్రియను గుర్తించి రాయండి. (1 మార్కు)

అ) తింటూ

ఆ) తిని

ఇ) తినక

ఈ) తింటే

28) జీవని చిత్రాలెన్నో గీచింది. జీవని ప్రథమ బహుమతిని పొందింది. (1 మార్కు)

(ఈ సామాన్య వాక్యాలను సంశ్లిష్టవాక్యంగా మార్చి రాయండి.)

29) వైద్యుడు వైద్యం చేశాడు. (1 మార్కు)
సరైన కర్మణి వాక్యాన్ని గుర్తించండి.

అ) వైద్యం వైద్యుని చేత చేయబడింది.

ఆ) వైద్యం చేశాడు వైద్యుడు.

ఇ) వైద్యాన్ని వైద్యుడు చేశాడు.

ఈ) చేశాడు వైద్యం వైద్యుడు





https://www.apboardonline.com

(1 మార్కు)

30) నీకు ఏ ఆటంటే ఇష్టం ?

ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.

(1 మార్కు)

31) మొదటి బహుమతి వస్తుందో, రాదో.

ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.

అ) సందేహార్థకం
ఆ) నిశ్చయార్థకం
ఇ) ఆశ్చర్యార్థకం
ఈ) ప్రశ్నార్థకం

(1 మార్కు)

32) సీత పాట పాడగలదు.

ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.

(1 మార్కు)

33) ఆహా ! ఈ నదీ ప్రవాహం ఎంత అందముగా ఉందో !

ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.

1) అనుమత్యర్థకం
2) నిశ్చయార్థకం
3) ఆశ్చర్యార్థకం
4) ఆశీరర్థకం



https://www.apboardonline.com